జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 15 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 7

## మావోయిస్టుల డంప్ స్వాధీనం




**చర్ల, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన యు బీజాపూర్ జిల్లా ఉసూర్ పోలీస్ స్టేషన్ తాడ్పాలా గ్రామంలో మంగళ వారం భద్రతా బలగాలు మావోయి స్టులు దాచిపెట్టిన భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసు కున్నారు. సోమవారం కోబ్రా 206, సి ఆర్ పీ ఎఫ్ 229, 153 196ల సంయుక్త బృందం తడ్పాలా బేస్ క్యాంప్ నుండి

మిగతా 2 లో...

- వడ్డీ భారం కింద నలిగిన జీవితం..
- కొందరు వడ్డీ వ్యాపారుల చర్యలతోనే నాగరాజు ఆత్మహత్య..
- బాగా వేధించారంటు మరణ వాంగ్మూలం వీడియో రికార్డ్
- నాగరాజు మరణం వెనుక దాగిన నిజం..
- ఆ వీడియోను దాచేందుకు కొన్ని శక్తులు తిప్పలు
- నిజాన్ని కప్పిపుచ్చే నాటకానికి తెర..
- ప్రజాజ్యోతి కథనంతో కలకలం



# చివరి వీడియో.. మొదటి సాక్ష్యం..

6 లో..

వాళ్ళ వేధింపులు తట్టుకోలేకనే సూసైడ్ చేసుకున్న నేను.. నన్ను బాగా హేరాజ్ (ఇబ్బంది) చేశారు. మా ఇంట్లో కట్టేస్తా.. మీ ప్యామిలిని పిలిపిస్తా.. నీ ఇంటిని సీజ్ చేస్తా.. ఏమనుకుంటున్నవురా నీవు.. మా సంగతి తెలియదు నీకు. మేము మాములుగా మాట్లాడుతుంటే డ్రామాలు చేస్తు న్నావు. ఇక నుండి మాట్లాడడాలు ఉండవు.. నీ అంతు చూస్తాం. అని కొందరు మృతుడు నాగరాజును బెదరించి నట్టు అతను ధ్రువికరించిన మరణ వాంగ్మూలం తాలుకు ఓ విడియో విశ్వసనీయ వర్గాల ద్వారా ప్రజాజ్యోతి కి అందింది. లభించిన వీడియో ఆధారాల ప్రకారం, నాగరాజు తన మరణానికి ముందు తీసిన వీడియోలో కొంతమంది వ్యక్తులు తనను వేధించారని, అప్పల పేరుతో నిరంతరం ఒత్తిడి తెచ్చారని వాపోయాడు. దీంతో అప్పల వేదనతో గత నెల సెప్టెంబర్ 28 ఆత్మహత్యకు పాల్పడి సోమవారం మృతి చెందిన నాగరాజు కేసు వెనక మరో భయంకర సత్యం వెలు గులోకి వచ్చింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



## ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** వానాకాలం ధాన్యం కొను గోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలె క్టర్ వేణుగోపాల్ లు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని, అందులో సన్నరకం 2,02,862 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 35,315 మెట్రిక్ టన్నులు ఉంటా యని తెలిపారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలను వివరించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389, సాధారణ గ్రేడ్ రకానికి

మిగతా 2 లో...

## కారు ఇంజన్ లో గంజాయి కలకలం

**పాల్వంచ (రూరల్) అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ పట్టణంలో మంగళవారం ఉదయం గంజాయి రవాణా ఘటన కలకలం రేపింది. కారు ఇంజన్ లో గంజాయి ప్యాకెట్లు దాచిపెట్టి రవాణా చేస్తూ వచ్చిన ముఠా సభ్యులు మంటలు అంటుకోవడంతో ఇబ్బందుల్లో పడ్డారు. వివరాల ప్రకారం, అనుమానాస్పదంగా ఒక కారు స్థానిక వాటర్ సర్వీసింగ్ సెంటర్ వద్దకు చేరింది. ఇంజన్ వేడెక్కడంతో మంటలు చెలరేగి పొగలు రావడం గమనించిన సిబ్బంది వెంటనే కారును సెంటర్ లోకి తీసుకెళ్లి నీటితో చల్లారు. ఆ సమయంలో బ్యానెట్ ఓపెన్ చేయగా లోపల కాలుతున్న గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. ఆ దృశ్యం చూసి స్థానికులు దిగ్భ్రాంతికి గురై వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇదే సమయంలో కారులో ఉన్న ముగ్గురు స్మగ్లర్లు, వారిలో ఒక మహిళతో సహా, కారును వదిలి పరారయ్యారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కారు, గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన ముఠా సభ్యుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు



ప్రారంభించాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మావోయిస్టు అగ్రనేత సోను దాదా లొంగుబాటు..!

- అగ్రనేతతో పాటు 60 మంది మావోయి స్టులు లొంగుబాటు
- సోను దాదా పై కోటి న్నర రివార్డ్
- 50 కి పైగా ఆయుధా లను పోలీసులకు అందజేత

**చర్ల, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రలోని గడ్చిరోలిలో సీపీఐ మావోయిస్ట్ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లుజుల వేణుగోపాల్



రావు అలియాస్ సోను మంగళ వారం 60 మంది మావోయిస్టు కార్య కర్తలతో కలిసి గడ్చిరోలి పోలీసుల ముందు లొంగిపోయారు ఆయుధా లను వదులుకున్నారు అని సమా చారం. తమ మనుగడ కోసం పోరా డుతున్న నక్సలైట్ సంస్థకు పెద్ద ఎదు రుదెబ్బ తగిలింది. అగ్రశ్రేణి నక్సలైట్ నాయకుడు పొలిట్ బ్యూరో సభ్యుడు సోను దాదా అలియాస్ వేణుగోపాల్ రావు సోను పై కోటిన్నర రివార్డ్ ఉన్నది . నక్సలైట్లు తమ వెంట 50 ఆయుధాలను, పేలుడు పదార్థాలు కూడా తీసుకువచ్చారని వాటిని పోలీస్ లకు అందచేశారు అని సమా చారం.ఒక నెల క్రితం సోను దాదా ఛత్తీస్ గఢ్ ప్రభుత్వానికి శాంతి చర్చలను కోరుతూ ఒక లేఖ విడుదల చేసారు ఆ లేఖలో

మిగతా 2 లో...

## మావోయిస్టుల డంప్ స్వాధీనం



(మొదటి పేజీ తరువాయి...)

కె జి హెచ్ ఫుట్ హిల్స్ ప్రాంతంలో ఒక శోధన ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ లో మధ్యాహ్నం 3 గంటలకు మావోయిస్టులు దాచిపెట్టిన భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు బి జి ఎల్ తయారీకి సంబంధించిన సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నారు. భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు 51 లైవ్ బి జి ఎల్ ముక్కలు, 100 కట్టల హెచ్ టి అల్యూమినియం వైర్, 50 స్టీల్ పైపు ముక్కలు బి జి ఎల్ తయారీ కోసం, పెద్ద మొత్తంలో విద్యుత్ వైర్, 20 ఇనుప షీట్ ముక్కలు (బి జి ఎల్ తయారీ కోసం), 40 ఇనుప ప్లేట్ ముక్కలు (బి జి ఎల్ తయారీ కోసం) వాటిని స్వాధీనం చేసుకున్నారు. శోధన ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకునే లక్ష్యంతో మావోయిస్టులు అమర్చిన 05 ప్రెషర్ ఐ ఈ డిలను స్వాధీనం చేసుకున్నారు వాటిని బి డి బృందం సహాయంతో సురక్షితంగా నిర్వీర్యం చేసారు .ఈ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలు మావోయిస్టుల ప్రధాన కుట్రను భగ్నం చేశాయి. భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు బి జి ఎల్ తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకోవడం మావోయిస్టులు భద్రతా దళాలకు తీవ్ర నష్టం కలిగించాలని ప్లాన్ చేస్తున్నారని భద్రతా దళాల అప్రమత్తత కారణంగా మావోయిస్టుల ప్రణాళికలు విఫలమయ్యాయి అని ఈ ప్రాంతంలో నిరంతర పెట్రోలింగ్ శోధన కార్యకలాపాలు జరుగుతున్నాయి అని అధికారులు తెలియచేసారు .

## మావోయిస్టు అగ్రనేత సోను దాదా లొంగుబాటు..!

(మొదటి పేజీ తరువాయి...)

సాయుధ , నిరాయుధ సంఘర్షణను నిరాయుధ ఉద్యమాన్ని ముగించాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే ఇతర నక్సలైట్ నాయకులు కూడా ఈ ప్రతిపాదనను సోను దాదా వ్యక్తిగత అభిప్రాయంగా అభివర్ణిస్తూ లేఖలు జారీ చేశారు. దీని తరువాత సోను దాదా పోలీసులతో సంబంధంలో ఉన్నారని ఎప్పుడైనా లొంగిపోవచ్చని ఊహాగానాలు వ్యాపించాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలోని నిరంతర పోలీసు కార్యకలాపాల ఫలితంగా మావోయిస్టు లు లొంగిపోతున్నారు. సెప్టెంబర్ లో సోను లొంగిపోవాలనే తన ఉద్దేశ్యాన్ని సూచిస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశాడు. మంగళవారం మోస్ట్ వాంటెడ్ నక్సలైట్ మోజుల్లా అలియాస్ భూపతి అలియాస్ సోను దాదాతో సహా సుమారు 60 మంది నక్సలైట్లు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లు డివిజన్ కమిటీ సభ్యులు (డి వి సి ఏం లు) మరియు ఏరియా కమిటీ సభ్యులు (ఏ సి ఏం లు) సహా వివిధ హోదాలకు చెందినవారు. చాలా మంది నక్సలైట్లు గతంలో ప్రధాన ఎన్ కౌంటర్లలో పాల్గొన్నారు.ఛత్తీస్ గఢ్ దేశంలోని ఇతర ప్రాంతాలలోని మావోయిస్టు కార్యకర్తలలో పెద్ద విభాగం నుండి అతనికి మద్దతు లభించింది వారు అతనికి మద్దతు ఇచ్చారు. సోను దాదా లొంగుబాటు తో మావోయిస్టు సంస్థకు ఎదురు దెబ్బ తగిలిందని అధికారులు భావిస్తున్నారు. సోను దాదా లొంగుబాటుపై పోలీసు అధికారులు ధ్రువీకరించలేదు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమావేశం



**చర్ల, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 చర్ల మండలంలో నూతన మండల కమిటీ ఏర్పడిన సందర్భంగా మండల అధ్యక్షులు తోటపల్లి రమణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి పదంలో నడిపించడానికి అందరి అభిప్రాయాలు తీసుకొని అనేక అంశాలపై చర్చించుకోవడం మండలంలో ఉన్నటువంటి అన్నిషాపులకు నూతన రేట్ల పట్టిక అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు కి ఘనంగా సన్మానం చేసారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వర్ రావు , మండల నాయకులు కోంద్రుహరీష్, అంబి కుమారి, గోరింట్ల శ్రీనివాస రావు, అయినవిల్లి శ్రీనివాసరావు, చక్రవర్తి ముక్కాల ,ఫిలిప్స్, తోటపల్లి ఆది, తోటపల్లి సాయి, కొయ్యల గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి...)

రూ.2,369 , సన్న రకంధాన్యానికి అదనంగా 500 రూపాయలు, ప్రతి క్వింటాకు 2889 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్ లు, తేమ కొలిచే యంత్రాలు, తూకపు పరికరాలు, గన్నీ సంచులు వంటి సదుపాయాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు టోకెన్ల వ్యవస్థ ద్వారా రద్దీ నియంత్రణ చేపట్టాలని, రైతు ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నంబర్ కి వచ్చే ఓటిపి ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. గన్నీ సంచులు ఆన్లైన్ లో నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, సంచులు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. కొత్తగూడెం జిల్లాకు పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకను నివారించేందుకు సరిహద్దుల్లో 6 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే ఆన్లైన్ లో నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే లేదా తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సంబంధిత ఇన్ చార్జిలపై, మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంఎస్ పి ధరలు, నాణ్యత ప్రమాణాలు, సంబంధిత అధికారుల వివరాలు, సన్నవడ్లు , దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి స్పష్టంగా ప్రదర్శించాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్నీ సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు. రైతు ఐరిస్ స్కానర్ ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియ పూర్తి అవుతుందని, రైతు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎంఆర్ 2025-26 రబీ సీజన్ కి సంబంధించిన డెలివరీలను సకాలంలో పూర్తి చేసేలా రైస్ మిల్లులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి రుక్మిణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు, డీసీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి బాబు రావు, రవాణా శాఖ అధికారి వెంకటరమణ , తూనికలు-కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపాడులో వైద్య శిబిరం



**చర్ల, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న చెన్నంపాడు గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ని ఇంటింటికి రాపిడ్ ఫీవర్ సర్వే చేస్తూ డ్రై డే కార్యక్రమాలు చేసారు .ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి రావాలి అని అన్ని పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయి అని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలని ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని అన్నారు .గర్భిణి స్త్రీలకు పరీక్షలు చేసారు .జ్వరం తో బాధపడుతున్న నలుగురికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చేయగా వారికి మలేరియా లేదని పరీక్షల్లో రాగ మాములు జ్వరంగా నిర్ధారించి మందులు ఇచ్చారు .ఈ వైద్య శిబిరం లో 45 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్ బాబురావు హెచ్ ఈ ఓ,సంధ్య ఎమ్ హెల్ హెచ్ పి, కవిత ఏ ఎన్ ఎమ్ ,వరప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ ,తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ ఫిట్ ఇండియా కార్యక్రమం



**చర్ల, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం సత్యనారాయణ పురం గ్రామంలో సీఆర్పీ ఎఫ్ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించారు.ఈ ఫిట్ ఇండియా ప్రోగ్రాం లో ముఖ్య అతిథిగా కమాండెంట్ ముకేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక శ్రమ మానసిక ఒత్తిడి లేకుండా చేస్తుందని అన్నారు. ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు.శారీరక ఆరోగ్యాన్ని పెంచటమే కాకుండా దీర్ఘాయువును పెంచుతుందని అన్నారు.ఊపిరి తిత్తుల పనితీరు, గుండె పనితీరును మెరుగు పరిచేందుకు దోహద పడుతుందని చెప్పారు.చివరకు జీవనశైలి వ్యాధులను నివారించడానికి సహాయపడుతుంది అని మానసిక రుగ్మతలు, ఆంధోళన ప్రమాదాలను తగ్గించేందుకు సహకరిస్తుందని తెలిపారు.ప్రతీ ఒక్కరూ ఫిట్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ రాజేష్ డోగ్రా, మెడికల్ ఆఫీసర్ ఫైజీ, ఇన్స్పెక్టర్లు నరేందర్ కుమార్ యాదవ్, క్రిష్ణ కుమార్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి, లింగాపురంలో ఆరోగ్య శిబిరాలు

**చర్ల, అక్టోబర్ 14:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ చర్ల(కొయ్యూరు) ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో , లింగాపురం పాడు గ్రామం లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరాలలో 66 మంది ఆరోగ్య సేవలు పొందారు .ఈ సందర్భగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అందరు తగు జాగర్తలు తీసుకోవాలని 30 సంవత్సరాలు పైబడిన వారు అందరు టీ హబ్ ద్వారా చేసే ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఈ పరీక్షలు ఆదివారం మినహా ప్రతిరోజు కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ ఆరోగ్య శిబిరం లో హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష,ఆశ కార్యకర్తలు లలితమ్మ,కల్యాణింప ల్లోనారు. కొత్త ప ల్లి, లింగాపురంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరాలలో 66 మంది ఆరోగ్య సేవలు పొందారు .ఈ సందర్భగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అందరు తగు జాగర్తలు తీసుకోవాలని 30 సంవత్సరాలు పైబడిన వారు అందరు టీ హబ్ ద్వారా చేసే ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఈ పరీక్షలు ఆదివారం మినహా ప్రతిరోజు



కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ ఆరోగ్య శిబిరం లో హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష,ఆశ కార్యకర్తలు లలితమ్మ,కల్యాణింపల్లోనారు.

# విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటుపై చిగురిస్తున్న ఆశలు

- **పాల్వంచలో అల్ట్రా సూపర్ క్రిటికల్ కర్మాగారం నిర్మాణానికి ఫీజు బిలిటీ రిపోర్టు అడిగిన జెన్కో**



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి :** గత కొంతకాలంగా పాల్వంచ లో ఉన్న కర్మాగారాలు ఒక్కొక్కటిగా మూతపడటం,,,వివిధ ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోవడంతో పాల్వంచ ప్రగతి పడకేసింది, దీంతో కలత చెందిన నగరవాసులు వివిధ మార్గాల్లో పాల్వంచ ప్రగతికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు, మొత్తానికి కారణాలు ఏమైనా పాల్వంచలో మరో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై ఆశలు చిగురిస్తున్నాయి, ఐదేళ్ల క్రితం మూసేసిన కేటీపీఎస్ పాత ప్లాంట్ స్థానంలో మరో ప్లాంట్ నిర్మించాలని టి జి జెన్కో యోచిస్తుంది, అధునాతన సాంకేతిక పరిజ్ఞానమైన అల్ట్రా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానంతో 800 మెగావాట్ల సామర్థ్యంతో ఒకటి లేదా రెండు యూనిట్ల నిర్మాణానికి జెన్కో ప్రయత్నాలు చేస్తుంది, ఈ మేరకు ఇటీవల తెలంగాణ జెన్కో ఫీజు బులిటి రిపోర్టు ఇవ్వాలని ఢిల్లీలోని ప్రముఖ నిర్మాణ సర్వే సంస్థ అయిన దేసిన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు కాంట్రాక్టు అప్పగించింది, ఈనెల ఆరవ తేదీన ఉత్తర్వులు ఇచ్చిన జెన్కో ఈనెల చివరిలోగా రిపోర్ట్ అందజేయాలని ఉత్తర్వు లో పేర్కొంది, రిపోర్టు కచ్చితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియమ నిబంధనలు, కేంద్ర పర్యావరణ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ, అథారిటీ నిబంధనలకు లోబడి ఉండాలని పేర్కొంది, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు కూడా సవివరంగా నివేదికలో ఇవ్వాలని సూచించింది, వనరులు సిద్ధం గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ కర్మాగారం తొలగించిన స్థానంలో సుమారు 400 ఎకరాలకు పైగా భూమి అందుబాటులో ఉంది, పక్కనే ప్రస్తుతం కేటీపీఎస్ 5,6,7 ,దశల కర్మాగారాలు విజయవంతముగా నడుస్తున్నాయి, నీరు, బొగ్గు, రోడ్డు మార్గం, రైలు మార్గం, ట్రాన్స్మిషన్ సిస్టం అన్ని సిద్ధంగా ఉన్నాయి, దీంతో ఫీజుబులిటీ రిపోర్ట్ సానుకూలంగా ఉంటుందని నగరవాసులు భావిస్తున్నారు, దీనికి తోడు ప్రభుత్వం కూడా ఇక్కడ మరో విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేయాలని కృత నిశ్చయంతో ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కూడా తన హయాంలో పాల్వంచ పట్టణంలో ఒక కర్మాగారం నిర్మించాలని శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు, దీంతో పాల్వంచలో విద్యుత్ కర్మాగారం ఏర్పాటు తద్యమని ఈ ప్రాంతవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలి

- **ఎంపీడీఓ సునీల్ కుమార్**



**పినపాక,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్లను ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని ఎంపీడీఓ సునీల్ కుమార్ సూచించారు. మంగళవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ ఈసి వీర భద్ర స్వామి, హౌసింగ్ ఏఈ వినీత తో సమీక్షా సమావేశం నిర్వహించారు. 663 ఇల్లులు పినపాక మండలం లో నిర్మాణంలో ఉన్నాయని అందరికి ఉపాధి హామీ కార్డ్ తో అనుసంధానం చేయాలని, ఈ కెవైసీ తప్పనిసరిగా సూచించారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినవారు ఉపాధి హామీ కార్డు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఎంపీడీఓ కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు భరోసా కేంద్రం భరోసా




**కొత్తగూడెం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** జిల్లా భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం బూర్గంపాడులోని కేజీబీవీ పాఠశాల మరియు తెలంగాణ గిరిజన సంక్షేమ అప్‌గ్రేడ్ జూనియర్ కాలేజిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించరు.ఈ సందర్భంగా భరోసా బృందం విద్యార్థులకు ఫిల్లిస్ క్రిస్టల్ పద్ధతులు, భరోసా సేవలు,ఫోక్స్ చట్టం,సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ దుష్ప్రభావాలు, యువతలో ఆకర్షణ వల్ల కలిగే ప్రతికూలతలు, విద్య ప్రాముఖ్యత,టి–భద్రత యాప్ వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు విస్తృతంగా వివరించారు.విద్యార్థుల్లో భద్రత, జాగ్రత్త మరియు బాధ్యతాపూర్వక ప్రవర్తనపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని భరోసా కేంద్రం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమాలను భరోసా కేంద్రం కౌన్సిలర్ కోఆర్డినేటర్ రేణుక, సపోర్ట్ పర్సన్ రమాదేవి, ఎఎన్ఎం సంధ్యారాణి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ వారి సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు.

## పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణ పనులు ప్రారంభించాలి



**బూర్గంపహాడ్,అక్టోబర్14,(ప్రజాజ్యోతి):** బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణాలు చేపట్టాలని మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులను తక్షణమే మొదలు పెట్టాలని ఆదేశించారు. దీంతో నాయకులు ఆయనకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి చంటి,కాటం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ విజయనర్సింగ్ ఆసుపత్రిలో 17 కేజీల ట్యూమర్ (కణితి)తొలగింపు





**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన జయశ్రీ ఆరోగ్య సమస్యతో పాల్వంచ పట్టణంలోని విజయ నర్సింగ్ హోమ్ డాక్టర్ విజయలక్ష్మి నీ సంప్రదించారు, దీంతో వైద్యులు జయశ్రీ కి స్కానింగ్ చేసి ఓవరియన్ ట్యూమర్ ను గుర్తించి ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ రోజా కిరణ్ పాల్వంచ శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేసి 17 కేజీల ట్యూమర్ ను తొలగించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన ఆసుపత్రి సిబ్బందికి , డాక్టర్స్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు...

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం – విద్యార్థులకు శుభ్రతపై అవగాహన



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండలంలోని తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో మంగళవారం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో విద్యార్థులకు అవసరమైన చికిత్సలు అందించడం జరిగింది. ముఖ్యంగా పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి విషయాలపై వైద్యురాలు ప్రియాంక అవగాహన కల్పించారు. దోమల నివారణ చర్యలలో భాగంగా గురుకుల విద్యార్థుల నివాస గదులలో పైరత్రం మందు పిచికారి చేయించడం జరిగింది. దీని ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు పిల్లలకు సోకకుండా నివారించవచ్చని వైద్యురాలు తెలిపారు. అదేవిధంగా మంగళవారం మహాత్మ జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాల, సామాజిక సంక్షేమ కళాశాల, ఎస్టీ మరియు ఎస్సీ హాస్టళ్లలో కూడా దోమల నివారణ మందును పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రకాశరావు, ఆరోగ్య సహాయకులు రామదాసు, కోటేశ్వరరావు, ఎమ్మెల్యే సోనియా, ఆశా కార్యకర్తలు కరుణ, దేవి, నాగమణి, నాగేశ్వరి పాల్గొన్నారు.

## కూనంనేని కృషితో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు

- నియోజకవర్గానికి 10.62కోట్ల ఈజీఎస్ నిధులు
- త్వరలో పనులు ప్రారంభించి రహదారుల సమస్యను పరిష్కరిస్తాం: కూనంనేని



**కొత్తగూడెం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** వివిధపాతకాల్లో మంజూరైన నిధులతో నిర్మించిన గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరికొన్ని రహదారులు నిర్మాణ దశల్లో వున్నాయి. ఇటీవల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో నియోజకవర్గానికి మరో రూ.10.62కోట్లు మంజూరయ్యాయి. నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులతో రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ రాధారుల నిర్మాణంపై ప్రేత్యేక దృష్టి సారించడం జరిగిందని, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి వసతి వంటి సమస్యలపై ప్రేత్యేక దృష్టిసారించి దశలవారీగా పరిస్కరిస్తున్నామన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యనబైశాతం మేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, తాజాగా విడుదలైన రూ.10.62కోట్లతో మిగిలిన పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తమన్నారు.త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఐఎన్టీయుసీలో పలువురు కార్మికుల చేరిక



**టేకులపల్లి,అక్టోబర్14,ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ కోసూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు కార్మికులు ఐ ఎన్ టి సి లో చేరగా వారికి ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ జై వెంకటేశ్వర్లు శాలువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా త్యాగరాజన్ మాట్లాడుతూ ఇల్లందు భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐ ఎన్ టి సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సకల ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పలుమాలు చర్చించి పోచంపల్లికి అనుమతులు తీసుకువస్తే సాగదించాల్సింది పోయి అమాయక గిరిజన ప్రజలతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లందు ఏరియాను అగమ్య గోచరంగా చేసింది గుర్తింపు సంఘం గా చెప్పుకుంటున్న ఏఐటియుసి కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మిక సంక్షేమం కోసం కార్మిక వ్యతిరేక విధానాలను విడిచి ఇల్లందు ఏరియాను కాపాడుకోవడం కోసం కలిసి పని చేయాలని సూచించారు. సింగరేణి చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రసాద్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులకు 5500 బోనస్ ఇప్పించిన ఘనత తమదేనన్నారు. కార్మికుల ఆరోగ్యం కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి నిర్మించే విధంగా ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రానున్న కాలంలో కొన్ని నూతన బొగ్గు బావులనుతేరకబోతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు, నాయకులు సుధాకర్, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## ఉచిత వృత్తి శిక్షణ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం



**టేకులపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత పలు వృత్తులపై శిక్షణ కోర్సులకు దరఖాస్తు చేసుకోమని ఇల్లందు ఏరియా జిఎం.కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ కోయగూడెం ఓసి ప్రభావిత ప్రాంతాలు అయిన పెట్రాం చెలక, దారపాడు, కొత్తూరు, కిష్టారం, లచ్చగూడెం, బోడు కొత్తగూడెం ల గ్రామాలలోని మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్ కోర్సులను టేకులపల్లి సింగరేణి కాలనీ సిఈఆర్ క్లబ్ క్లబ్బులో ఉచిత పూర్తి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందున 16వ తేదీ ఇల్లందు జిఎం కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు సింగరేణి సేవా సమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు వృత్తులను నైపుణ్యత పెంచుకోని మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా జీవించాలని ఆయన తెలిపారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**టేకులపల్లి,అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని టేకులపల్లి గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ మంగ అనిల్ అన్నారు.ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. 15వ తేదీ తొమ్మిదో మేలు తండాలో ఉదయం 7 గంటలకు టీకాలు వేయడం జరుగుతుందని డాక్టర్ అనిల్ తెలిపారు.గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని టేకులపల్లి పశు వైద్యాధికారి మంగ అనిల్ తెలిపారు.



# బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక – ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క వివిధ శాఖల అధికారులను ఆదేశించారు ,మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని కోరారు, ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు శ్రీలత , జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవస్థానంలో సెల్‌ఫోన్ వివాదం – భక్తుల అభ్యంతరం.



**పాల్వంచ (రూరల్), అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** పాల్వంచ పెద్దమ్మతల్లి దేవస్థానంలో భక్తుల పట్ల వివక్ష జరుగుతోందని స్థానిక భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జయమ్మ కాలనీకి చెందిన గుగులోతు దుర్గాప్రసాద్, బి.లాకేష్‌లతో పాటు పలువురు భక్తులు దేవస్థాన ఈవో విన్నపపత్రం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో సాధారణ భక్తులకు సెల్‌ఫోన్‌లు తీసుకురావడానికి అనుమతి నిరాకరించబడుతుండగా, కొంతమంది ప్రముఖులు, యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు మాత్రం స్వేచ్ఛగా ఫోన్‌లను ఉపయోగిస్తూ వీడియోలు, ఫోటోలు తీస్తున్నారని తెలిపారు. ఆ వీడియోలను సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లలో ప్రచారం చేస్తూ ఆర్థిక లాభాలు పొందుతున్నారని వారు ఆరోపించారు.

దేవత ప్రతిష్ఠను కాపాడేందుకు, అటువంటి యూట్యూబ్ ఛానళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఆలయంలో అర్చనలు, ప్రత్యేక పూజలు చేసుకునే వారికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఉచిత దర్శన క్యూ లైన్లలో సామాన్య భక్తులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాట్లు చేయాలని, ఆలయంలోని కొంతమంది ఉద్యోగులు వీఐపీలకు మాత్రమే సేవ చేయడం ఆపాలని, వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విన్నపం చేశారు. ఈ వినతి పత్రాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ అధికారి కి , తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నత అధికారులకు పంపినట్లు భక్తులు తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం



**దమ్మపేట, అక్టోబర్ 14,( ప్రజాజ్యోతి ):** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో "పొలం బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ ఇంజనీర్ (డి.ఇ) నందయ్య పాల్గొని రైతులకు విద్యుత్ సంబంధిత ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ బోర్లు వద్ద తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించుకోవాలని, ఆటో స్టాటర్ల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. విద్యుత్ వాడకంలో జాగ్రత్తలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డివిజినల్ ఇంజనీర్ (ఏ.డి.ఇ) వెంకటరత్నం, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ.ఇ) సాయికిరణ్, సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, పైడి వెంకటేశ్వర్లు, కోయ్యల అచ్యుతరావు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు క్రీడాకారిణికి రాష్ట్ర పుట్ బాల్ జట్టులో చోటు



**బూర్గంపహాడ్, అక్టోబర్14, (ప్రజాజ్యోతి):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన క్రీడాకారిణి మేక సృజన తెలంగాణ రాష్ట్ర మహిళా పుట్ బాల్ జట్టుకు ఎంపికైంది. మేక పున్నం కుమార్తె అయిన సృజన, తన ఆటతీరు, క్రీడా పటిమతో రాష్ట్ర స్థాయిలో స్థానం దక్కించుకుంది. నిరుపేద కుటుంబానికి చెందిన సృజన.. కృషి, పట్టుదలే ఈ విజయానికి కారణమని తెలిపింది. గ్రామ ప్రజలు ఆమెను అభినందించారు.

# విద్యార్థుల్లో భద్రతా చైతన్యం – భరోసా కేంద్రం అవగాహన కార్యక్రమాలు

- అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ సమన్వయంతో నిర్వహణ





**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాల మరియు తెలంగాణ గిరిజన సంక్షేమ అప్‌గ్రేడ్ జూనియర్ కాలేజ్ (బాలికల)లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఫిల్లిస్ క్రిస్టల్ పద్ధతులు, భరోసా సేవలు, ఫోక్స్ చట్టం, సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ దుష్ప్రభావాలు, యువతలో ఆకర్షణ వల్ల కలిగే ప్రతికూలతలు, విద్య ప్రాముఖ్యత, టి–భద్రత యాప్ వినియోగం వంటి అంశాలపై వివరించారు. విద్యార్థుల్లో భద్రత, జాగ్రత్త, మరియు సామాజిక బాధ్యతా ప్రవర్తనపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని భరోసా కేంద్రం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాలను భరోసా కేంద్రం కౌన్సిలర్ కోఆర్డినేటర్ రెణుక, సపోర్ట్ పర్సన్ రమాదేవి, ఎఎన్ఎం సంధ్యారాణి, ఎస్సై చంద్రశేఖర్ మరియు ఆయన బృందం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం మరియు భద్రతా చైతన్యం పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు ఉపయోగకరంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.

## శుభ్రత... పరిశుభ్రతపై శ్రద్ధపెట్టాలి

- చిన్నారులకు మెనూలో పోషకాహారంతో పాటు ఆకుకూరలు అందించండి.. మున్సిపల్ కమిషనర్ నాగరాజు
- మున్సిపాలిటీ పరిధిలో పలుకాలనీలలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్




**అశ్వారావుపేట, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి :** మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ పాఠశాలలో ప్రభుత్వ సంస్థల ప్రాంగణాలలో శుభ్రత పరిశుభ్రత పై సిబ్బంది దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మోడల్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆయన ఆ కాలనీలో నీటి సమస్యతో పాటు వీధిలైట్లు తదితర సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ప్రజలు ప్రతిరోజు వచ్చే చెత్త బండిలో తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఖాళీ స్థలాలపై ప్రత్యేక దృష్టి పెడతామని యజమానులకు నోటీసులు ఇచ్చి వాటిని శుభ్రం చేయిస్తామన్నారు. మోడల్ కాలనీలోని పల్లె దవాఖాన, అంగన్వాడి స్కూలు సందర్శించిన కమిషనర్ అపరిశుభ్రతకు తావు లేకుండా శుభ్రత – పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీలకు అందించే మెనూలో పోషకాహారంతో పాటు ఆకుకూరలను కూడా ఖచ్చితంగా అందించాలన్నారు. మోడల్ కాలనీకి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిండా హరిబాబు, తగరం ముత్తయ్య, నార్లపాటి కాంతారావు, నార్లపాటి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోచారం నుంచి పాపికొండల యాత్ర పునః ప్రారంభం

- మూడు నెలల విరామం తరువాత మళ్లీ ప్రారంభం
- శనివారం నుంచి ప్రారంభించేందుకు లాంచీ నిర్వాహకుల సన్నాహకాలు
- పెద్దలకు రూ.950, పిల్లలకు రూ.750గా ధరలు నిర్ణయం





**భద్రాచలం, అక్టోబరు 14,ప్రజాజ్యోతి :** దేశంలోనే ప్రకృతి పర్యాటంకు పేరు గాంచిన పాపికొండల నడుమ గోదావరి విహార యాత్ర సందడి భద్రాచలం వైపు నుంచి శనివారం నుంచి పునః ప్రారంభించేందుకు అధికారులు, బోటు నిర్వాహకులు సన్నాహకాలు చేస్తున్నారు. ఇప్పటికే రాజమండ్రి వైపు నుంచి గత శనివారం నుంచి ప్రారంభం కాగా, చింతూరు ఐటీడీఏ పీవో అనుమతి రానుండటంతో శనివారం నుంచి ప్రారంభించేందుకు లాంచీ నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. ప్రతి ఏడాది దసరా సీజన్ కు ముందే అనుమతి వచ్చేది. కాని ఈసారి సెప్టెంబరు నెలలో అధికవర్గాలు, గోదావరి వరద ఎక్కువగా ఉండటంతో అనుమతి లభించలేదు. వరదలు తగ్గడంతో పర్యాటక లాంచీలు తిరిగేందుకు ఏపీలోని కాకినాడ పోర్టు, దవలేశ్వరం ప్రాజెక్టు అధికారులు ఎన్వోసీలు మంజూరు చేశారు.

**భద్రాచలంలో మొదలవనున్న పర్యాటక సందడి**

భద్రాచలంకు చలికాలం సీజన్ లో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. పాపికొండలు, పర్ణశాల, మారేడుమిల్లి, కిన్నెరసాని అందాలను వీక్షించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులతో పాటు విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తూ ఉంటారు. నవంబరు, డిసెంబరు, జనవరిలో భద్రాచలంకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. పర్యాటకంపై ఎక్కువగా ఆధారపడిన భద్రాద్రివాసులకు ఈ సీజన్ ఎంతో కీలకమైంది

**మూడు నెలల తరువాత పునః ప్రారంభిస్తున్నారు.**

పాపికొండలు పేరంటాలపల్లి విహార యాత్ర మూడు నెలల తరువాత తిరిగి పునః ప్రారంభిస్తున్నారు. గోదావరిలో వరదల కారణంగా జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెల్లో లాంచీల విహారంకు అనుమతులను జూలై 11 నుంచి నిలిపివేశారు. ప్రస్తుతం ఏపీలోని శ్రీరామగిరి మండలం పోచారం నుంచి 21 బోట్లులో తెలంగాణ వైపు నుంచి వచ్చే పర్యాటకులను తీసుకెళ్లేందుకు లాంచీలను సిద్ధం చేస్తున్నారు.

## శ్రీరామనామ స్మరణతో మారుమోగిన భద్రాద్రివీధులు

- వైభవంగా భద్రాద్రి గిరి ప్రదిక్షణ
- పాల్గొన్న భక్తరామదాసు వారసులు



**భద్రాచలం, అక్టోబరు 14,ప్రజాజ్యోతి :** శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రం (పునర్వసు) ను పురస్కరించుకొని భక్త రామదాసు ట్రస్టు కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో మంగళవారం భద్రాలంలో భద్రగిరి ప్రదిక్షణ వైభవంగా నిర్వహించారు. ఉదయం రామాలయంలో భక్తరామదాసు వారసులు కంచర్ల శ్రీనివాస రావు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణంలో శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో మహిళ భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి సేవలో పాల్గొనగా వేద పండితులు భద్రగిరి ప్రదిక్షణ ప్రాశస్యంను వివరించారు. అనంతరం స్వామి వారి చిత్రపటంతో రామాలయం నుంచి భద్రగిరి ప్రదిక్షణ ప్రారంభమైంది. రామాలయం పరిసరాలు, చప్టా దిగువ, తాతగుడి సెంటర్ రాజవీధి మీదుగా గిరి ప్రదక్షణ సాగింది. ఈప్రదిక్షణలో జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ, భజనలు, కోలాటాలు చేస్తూ ముందుకు సాగారు. చివరగా రామాలయంకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

# గిరిజనుల నోటికాడ బువ్వను గుంజుకుంటారా...

- సమ్మెడిమాండ్లు పరిష్కరించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటాం
- సమ్మెపరిష్కరించకపోతే ఆశ్రమ పాఠశాలలు నడపలేము
- ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న 72 గంటల హాస్టల్ వర్కర్ల సమ్మె
- మద్దతు తెలిపిన బీఆర్ఎస్, యుటిఎఫ్,, ఆదివాసీ సంఘాల నేతలు



**భద్రాచలం, అక్టోబరు 14,ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తూ వారి నోటికాడి బువ్వను లాక్కోవాలని చూస్తుండటం బాధాకరమని, గిరిజన కార్మికుల సమ్మెడిమండ్లను పరిష్కరించకపోతే ఇకపై మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకొని తీరుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సీఐటీయు జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్ లు పేర్కొన్నారు. భద్రాచలం ఐటీడీఏ ఎదుట గిరిజన హాస్టల్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న 72 గంటల నిరవధిక ధర్నా మంగళవారంకు రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉదయం ఐటీడీఏ ప్రధాన ద్వారం వద్దే అల్పాహారం చేసి ధర్నా, బైఠాయింపులో కార్మికులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనాలు సైతం అక్కడ చేశారు. రాత్రి బస సైతం గేటు ముందే చేసేందుకు సిద్ధమని వివరించారు. ఈ సందర్భంగా భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్, ఇతర నాయకులు స్వయంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి బీఆర్ఎస్ పార్టీ తరపున మద్దతు తెలిపారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సీఐటీయు జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్లు మాట్లాడారు. జిల్లాకు దళిత వర్గానికి చెందిన ఆర్థిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తూ గిరిజన కార్మికుల జీతాలు తగ్గించడం చాలా అన్యాయమని, ముగ్గురు మంత్రులు, ఐదుగురు గిరిజన ఎమ్మెల్యేలకు జీతాల తగ్గింపు అనేది అవమానకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలు జరిపి తగ్గించిన జీతాలను పునరుద్ధరించాలని, డైలీవేజ్ వర్కర్లకు టైం స్కేలు ఇవ్వాలని, అవుట్సోర్సింగ్ వర్కర్లకు జీవో నెం.60అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థులు పస్తులుంటున్నారని, విద్యార్థుల చదువులు నాశనమవుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ప్రభుత్వం సరైన పద్దతుల్లో స్పందించి సమ్మెను పరిష్కరించకపోతే పరిపాలన వ్యవస్థను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలందరూ సమ్మెకు మద్దతు పలికి ప్రభుత్వంతో చర్చలు జరపాలని, లేదంటే ఇకపై మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని అన్నారు. విద్యార్థులతో వంట చేయించడమంటే బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించడమేనని, జీతాలు తగ్గించిన అధికారులందరిపై ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. 72 గంటల ధర్నాకి జేఏసీ నాయకులు హీరాలాల్, పాండా మంగమ్మ, గిరి వజ స్వామి ముత్తయ్య, ఈశ్వర్, నాగేశ్వరరావు, జలంధర్ పాల్గొన్నారు.

- వడ్డీ భారం కింద నలిగిన జీవితం..
- కొందరు వడ్డీ వ్యాపారుల చర్యల తోనే నాగరాజు ఆత్మహత్య..
- బాగా వేధించారంటు మరణ వాంగ్మూలం వీడియో రికార్డ్
- నాగరాజు మరణం వెనుక దాగిన నిజం..
- ఆ వీడియోను దాచేందుకు కొన్ని శక్తులు తిప్పలు
- నిజాన్ని కప్పిపుచ్చే నాటకానికి తెర..
- ప్రజాజ్యోతి కథనంతో కలకలం



# చివరి వీడియో.. మొదటి సాక్ష్యం..

**వాళ్ళ వేధింపులు తట్టుకోలేకనే సూసైడ్ చేసుకున్న నేను.. నన్ను బాగా హేరాజ్ (ఇబ్బంది) చేశారు. మా ఇంట్లో కట్టేస్తా.. మీ ఫ్యామిలిని పిలిపిస్తా.. నీ ఇంటిని సీజ్ చేస్తా.. ఏమనుకుంటున్న వురా నీవు.. మా సంగతి తెలియదు నీకు. మేము మాములుగా మాట్లాడుతుంటే డ్రామాలు చేస్తున్నావు. ఇక నుండి మాట్లాడడాలు ఉండవు.. నీ అంతు చూస్తాం. అని కొందరు మృతుడు నాగరాజును బెదరించినట్టు అతను ధ్రువికరించిన మరణ వాంగ్మూలం తాలుకు ఓ వీడియో విశ్వసనీయ వర్గాల ద్వారా ప్రజాజ్యోతి కి అందింది. లభించిన వీడియో ఆధారాల ప్రకారం, నాగరాజు తన మరణానికి ముందు తీసిన వీడియోలో కొంత మంది వ్యక్తులు తనను వేధించారని, అప్పల పేరుతో నిరంతరం ఒత్తిడి తెచ్చారని వాపోయాడు. దీంతో అప్పల వేదనతో గత నెల సెప్టెంబర్ 28 ఆత్మహత్యకు పాల్పడి సోమవారం మృతి చెందిన నాగరాజు కేసు వెనక మరో భయంకర సత్యం వెలుగు లోకి వచ్చింది.**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

చనిపోయే ముందు తన బాధను, వేధింపులను సెల్ఫీ వీడియోలో రికార్డ్ చేసిన నాగరాజు వాక్యాలు ఇప్పుడు చుసిన ప్రతి ఒక్కరిని చలించపచేస్తున్నాయి. అయితే నాగరాజు మృతి చెందినా వెంటనే ఆ వీడియో బయటకు రానీయకుండా కొందరు కుటిలయత్నాలు చేశారని తెలుస్తోంది. ఇందులో పేర్కొన్న పేర్ల తాలుకు వ్యక్తులను ఈ కేసు నుండి బయటికి పెట్టాలనే దురుద్దేశంతో ఈ మరణ వాంగ్మూలాన్ని నిర్వీర్యం చెయ్యాలని కొందరు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఆ ఫుటేజి ఇప్పుడు బయటకు రావడంతో ఈ కేసు స్వరూపం మొత్తం మారెలా ఉంది. దీంతో కొత్తగూడెం పట్టణంలో అప్పుల బారిన పడి ప్రాణాలు తీసుకున్న మెరుగు నాగరాజు ఆత్మహత్య కేసు కొత్త మలుపు తిరిగింది. అయితే అతని మరణానికి ముందు రికార్డ్ చేసిన వీడియో ఉన్నట్టు, దానిని బయటకు రానివ్వకుండా కొందరు అడ్డుపడుతున్నారని ప్రజాజ్యోతి ముందుగా అనుమానించిందే ఇప్పుడు విడియో ఆధారంతో నిజమయ్యింది. దీంతో మెరుగు నాగరాజు చివరిగా తీసుకున్న విడియోనే ఇప్పుడు ఆ కేసు కి మొదటి సాక్ష్యంగా మారింది.

## చిన్న అప్పే కుటుంబాన్ని కుదిపేసింది..

సంబంధికుల కథనం ప్రకారం.. నాగరాజు తన భార్య, ఇద్దరు ఆడపిల్లలతో కలిసి ప్రశాంతంగా జీవించే ఓ సాధారణ కుటుంబం. ఇంటి పనులతో అమ్మ, నెల జీతానికి ప్రవేట్ ఉద్యోగం చేసుకుంటూ కుటుంభాన్ని పోషించుకునే తండ్రి, చదువులో స్టేట్ ర్యాంక్ లు తెచ్చుకుంటూ పెద్ద పెద్ద కలలతో పిల్లలు. (నాగరాజు పెద్ద కూతురికి ఇంటర్ లో 992 మార్కులు). ఇంతటి ఆనంద నిలయానికి ఇంటి అవసరాల కోసం తీసుకున్నా సుమారు రెండున్నర లక్షల రూపాయలు అప్పే ఇప్పుడు ఇంటి యజమానిని మింగేసింది. మొదట ఆ అప్పు పెద్దగా పట్టించుకోలేదు వడ్డీతోపాటు కొద్దికొద్దిగా తిరిగి చెల్లించాలనుకున్నాడు. కానీ నూటికి రూ. 10 రూపాయిలు వడ్డీ కావడంతో కాలక్రమంలో వడ్డీ మీద వడ్డీ పడుతూ ఆ మొత్తం ఏడు లక్షలకు చేరింది. ఆ డబ్బును చెల్లించేందుకు ఆ కుటుంబం అంతా విశ్వ ప్రయత్నాలు చేసి.. ఒంటిమీద ఉన్న బంగారాన్ని కూడా అమ్మేసి అప్పు మొత్తని చెల్లించేసారు. కాని ఇంతకీ వడ్డీదారులు ఆగలేదు. అప్పు తీర్చేశాక కూడా ఇంకా మూడులక్షలు ఇవ్వాలి అని కొత్త లెక్కలు చూపించడం మొదలుపెట్టారు. దాంతో నాగరాజు కుటుంబం బాగా ఇబ్బందుల్లో పడింది. చివరికి వడ్డీదారులు కేవలం డబ్బులకే కాదు, నాగరాజు ఇంటిపైనా కూడా కన్నేశారు. ఈ నేఫధ్యంలోనే "నీ పేరు మీద ఉన్న ఇల్లు మా పేరుకి రాయించు" అంటూ ఆతనిని ఒత్తిడి చేయడం ప్రారంభించారు. రోజూ ఫోన్ కాల్స్, బెదిరింపులు, అవమానాలు, ఇంటి వద్దకు చేరుకొని "నీ ఇంటిని సీజ్ చేస్తాం, నీ ప్యామిలిని బయటకు లాగుతాం, నీ అంతు చూస్తాం" అంటూ హేరాజ్ చేయడం రోజువారి చర్యలుగా జరుగుతున్నాయి. ఇలా మానసికంగా, శారీరకంగా చిద్రమవుతూ నాగరాజు చివరకు తట్టుకోలేకపోయాడు.

## సెప్టెంబర్ 27..? మరుసటి రోజు ఆత్మహత్య యత్నం..

నాగరాజు కుటుంబానికి ఈ బెదరింపులు, మానసిక వేదింపులు జరుగుతున్న క్రమంలో సెప్టెంబర్ 27న కొందరు వడ్డీదారులు అతనిని వాళ్ళ ఇంటికి పిలిచి నిర్బంధించి కొంత దురుసుగా ప్రవర్తించినట్టు తెలుస్తోంది. ఆ సంఘటన ఆయన మనసును బాగా దెబ్బతీసింది. ఆ అవమానం, భయంతో మరుసటి రోజు ఉదయమే గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అది గ్రహించిన అతని భార్య వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఆ సమయంలోనే పోలీసు స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని ఆమె ప్రయత్నించింది. కానీ "ఇప్పుడే ఫిర్యాదు వద్దు, ముందు ఆయన ప్రాణాలు కాపాడుకునెందుకు యత్నించు " అని ఒకరు చెప్పినట్టు సమాచారం. తర్వాత నాగరాజు పరిస్థితి విషమించడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చివరికి అక్టోబర్ 13న ఆయన మృతి చెందాడు.

## చనిపోయే ముందు రికార్డు చేసిన వీడియో..

మరణానికి ముందే నాగరాజు మొబైల్ లో ఓ వీడియో తీసాడు. అందులో "వాళ్ల వేధింపులు తట్టుకోలేకనే సూసైడ్ చేసుకున్నాను" అంటూ స్పష్టంగా చెప్పాడు. అంతేకాక, తనను బెదిరించిన కొంతమంది వ్యక్తుల పేర్లను కూడా వీడియోలో ప్రస్తావించాడు. ఇప్పుడు అదే వీడియోని కొందరు స్థానికంగా దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు నాయకులు, స్థానిక ప్రభావవంతులు, అప్పుల వ్యాపారంలో ఉన్న వ్యక్తులు కలిసి ఆ ఫుటేజీని సైడ్ ట్రాక్ చేసేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. వీడియో బయటకు వస్తే ఇందులో పేర్లు ఉన్న వడ్డీ వ్యాపారుల రెండు కుటుంబాలు, ఓ సింగరేణి ఉద్యోగి కుటుంబం కటకటాల పాలయ్యే అవకాశం ఉంది. దాంతోపాటు ఇప్పటికే ఉన్న ఈ కేసు దిశ కూడా పూర్తిగా మారే అవకాశం ఉంది. అందుకనే ఈ విషయాన్ని పూర్తిగా రూపుమాపేందుకు కొన్ని అతిత శక్తులు చివరి 17 రోజులుగా అహర్నిశలు శ్రమిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకై ఆ కుటుంబం లోని వ్యక్తులను కొంత బుజ్జగిస్తూ.., ఎక్కువ భయభ్రాంతులకు గురిచేస్తు.. ఓ రకమైన నిర్భందానికి పాల్పడుతున్నారని సమాచారం. ఈ ఆహోభావాలతో కొందరు నిజాన్నిదాచి ఈ 'మరణ వాంగ్మూలాన్నే.. మర్డర్' చేసే రీతిలో వ్యవహరిస్తున్నారని ప్రజల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతని చివరి క్షణాల్లో రికార్డ్ చేసిన వీడియో.. ఇప్పుడు ఒక కుటుంబానికి కాదు, మొత్తం ఈ ఎపిసోడ్ కే సాక్షిగా మారింది. అయితే 'మరణ వాంగ్మూలం' లా నిలిచే ఆ వీడియోను బయటికి రానీయకుండా అడ్డుపడ్డ శక్తు లు ఎవరు? ఆ వీడియోలో ఉన్న నిజాలను దారితప్పించే ప్రయత్నం జరుగుతోందా? ఆ కుటుంబాన్ని నిలువరిస్తున్న అతిత శక్తులు ఎవరు? ఈ మరణ వాంగ్మూలం' వీడియో పోలీసులకు అందితే వాళ్ళు ఎలా ముందుకు సాగుతారు? అనే ప్రశ్నలే ఇప్పుడు ప్రజల్లో, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశాలుగా మారాయి.

## మరణ వాంగ్మూలం... కేసుకు కొత్త మలుపు..?

నాగరాజు మృతికి ముందు రికార్డు చేసిన వీడియో ఇప్పుడు కేసులో కీలక మలుపు తిప్పే ఆధారంగా మారింది. ఇప్పటికే మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు ఇద్దరిపైనే కేసు నమోదు చేసినా, ఆ సమయంలో ఈ వీడియో వారి దృష్టికి రాలేదని తెలుస్తోంది. కానీ ఇప్పుడు వీడియో బయటకు రావడంతో, పరిస్థితి పూర్తిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారతీయ సాక్ష్య చట్టం ప్రకారం ఇలాంటి మరణ వాంగ్మూలాన్ని (డయింగ్ డీక్లరేషన్) సాక్ష్యంగా పరిగణించి పోలీసులు కేసు నమోదు చేయడానికి, దర్యాప్తు చేపట్టడానికి చట్టపరంగా ఉపయోగించవచ్చు. ఇందులో మృతుడి ఆఖరి మాటలు, ఆయన స్పష్టంగా పేర్కొన్న పేర్లు దర్యాప్తుకు దిశా నిర్దేశం చేసేలా ఉంటె.. పోలీసులు దానిని ఆధారంగా తీసుకుని కొత్తగా కేసు నమోదు చేయడం, దర్యాప్తు మళ్ళీ ప్రారంభించడం కూడా సాధ్యమే అవుతుందని ఓ న్యాయ నిపుణుడు తెలిపారు. ఇక ఈ విషయం పై వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ను సంప్రదించగా.. ఇప్పటి వరకు వీడియో మా దృష్టికి రాలేదు. అది లభిస్తే, దాని నిజానిజాలు ఫోరెన్సిక్ గా పరిశీలించి, చట్టపరంగా దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. వీడియోలో ఏమైనా స్పష్టమైన వాంగ్మూలం ఉంటే, అది సాక్ష్యంగా పరిగణించి కేసు నమోదు చేయవచ్చు" అని తెలిపారు.

# అధునాతన బ్రాంకోస్కోపిక్ క్రయో – అడిషన్ టెక్నిక్‌తో ఊపిరితిత్తుల చికిత్సలో విజయం

- హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైద్యుల అద్భుత ప్రతిభ..
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ప్రతినిధులు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి):** ఊపిరితిత్తుల పనితీరు పూర్తిగా ఆగిపోయిన రోగికి అధునాతన బ్రాంకోస్కోపిక్ క్రయో–అడిషన్ టెక్నిక్ ద్వారా విజయవంతంగా చికిత్స అందించిన ఘటన హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌లో చోటుచేసుకుంది. ఈ విజయవంతమైన చికిత్స వివరాలను హాస్పిటల్ వైద్య బృందం కొత్తగూడెం పట్టణంలోని శ్రీకృష్ణ ఇన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం వెల్లడించింది. వివరాల్లోకి.. భద్రాద్రి జిల్లాకు చెందిన రేణుక అనే 54 ఏళ్ల మహిళ తీవ్ర జ్వరం, దగ్గు, కఫం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌లో చేరినట్లు వైద్యులు తెలిపారు. ప్రారంభ పరీక్షల్లో ఆమె ఎడమ ఊపిరితిత్తి పూర్తిగా పనితీరు ఆగిపోయి, దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా రక్తహీనత మరియు మూత్రపిండాల గాయంతో పరిస్థితి క్లిష్టంగా మారినట్టు తేలిందన్నారు. ఈ నేపథ్యంలో హాస్పిటల్ ఇంటర్నేషనల్ పల్మోనాలజీ & స్లీప్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కిషన్ శ్రీకాంత్ జువ్వా నేతృత్వంలోని వైద్య బృందం అధునాతన క్రయో–అడిషన్ టెక్నిక్ పద్ధతిని ఉపయోగించి చికిత్సా బ్రోంకోస్కోపీ నిర్వహించింది. ఊపిరి మార్గాలను అడ్డుకున్న పెద్ద గడ్డలు, స్రావాలను తొలగించి, ఊపిరితిత్తులు తిరిగి విస్తరించేందుకు వీలు కల్పించారు. అనంతరం యాంటీబయాటిక్స్, ఛాతీ ఫిజియోథెరపీ, ప్రోత్సాహక స్పిరోమెట్రీ వంటి చికిత్సలతో రోగిని క్రమంగా కోలుకునేలా చేశారు. ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడిందని, స్థిరమైన స్థితిలో డిశ్చార్జ్ చేశామని డాక్టర్ కిషన్ శ్రీకాంత్ జువ్వా తెలిపారు. "ఇలాంటి సంక్లిష్ట కేసుల్లో ప్రారంభ దశలోనే సరైన నిర్ధారణ చేయడం చాలా ముఖ్యం. ఆధునిక బ్రోంకోస్కోపిక్ పద్ధతుల వలన ఓపెన్ సర్జరీ అవసరం లేకుండానే ఊపిరితిత్తుల పనితీరును సురక్షితంగా పునరుద్ధరించగలుగుతున్నాం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రయో–అడిషన్ వంటి ఆధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సాధనాలు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తెచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి చికిత్సా పద్ధతులను మరింత విస్తృతంగా అందించేందుకు యశోద హాస్పిటల్స్ సిద్ధంగా ఉంది" అని తెలిపారు. యశోద హాస్పిటల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, హైటెక్ సిటీతో పాటు సికింద్రాబాద్, సోమాజిగూడ, మలకపేట్ కేంద్రాల్లో నాలుగు శాఖలు కలిగి, 4 వేల పడకల సామర్థ్యంతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తోందన్నారు. ఆధునిక పరికరాలు, నైపుణ్య వైద్యులు, అత్యుత్తమ సేవలతో రోగుల ఆరోగ్య భద్రత కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## అంజన్నకు అభిషేకం.... రామయ్యకు కల్యాణం



**భద్రాచలం, అక్టోబరు 14, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలోని దాసాంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారంను పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, తులసి ఆకులతో పూజలను వైదిక సిబ్బంది నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణం నేత్రపర్వంగా సాగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

## చదరంగం విజేతకు సన్మానం

- భవ్య శ్రీ లక్ష్మిని సన్మానించిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్



**అశ్వారావుపేట, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి :** రాష్ట్రస్థాయిలో చదరంగంలో అద్భుత ప్రతిభ చూపి విజేతగా నిలిచిన కేసి బోయిన భవ్య శ్రీ లక్షి ని మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రంజాన్, ప్రధాన కార్యదర్శి పవన్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు వార రాము, షేక్ రఫీ, తడికమల్ల అభి, తదితర సభ్యులు మొక్కను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవ్య శ్రీలక్షి చదరంగంలో రాష్ట్రస్థాయిలో అశ్వారావుపేట పేరును నిలబెట్టిందని నవంబర్ నెలలో ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి మరింత పేరు సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భవ్య శ్రీ తల్లిదండ్రులైన కేసి బోయిన వీరాంజనేయులు రమాదేవిని వారు అభినందించారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో రాణించిన త్రివేణి విద్యార్థి



**కొత్తగూడెం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** త్రివేణి పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని జి. మీనాక్షి 4వ తెలంగాణ రాష్ట్రస్థాయి యోగ పోటీలు హైద్రాబాద్, మణికొండలోని బాష్యం బ్లూమ్స్ స్కూల్ వేదికగా ఆది యోగ పరమేశ్వర యోగ ఫౌండెషన్ వారు నిర్వహించిన పోటీలలో అండర్ 11సం,ల కేటగిరిలో స్వర్ణపతకం కైవసం చేసుకున్న విద్యార్థిని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు యోగ, క్రీడారంగములోను రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆత్మహత్యయత్నం

- -ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు
- -మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు రిఫర్



**ఇల్లందు, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** మండలంలోని ముత్తారపు కట్ట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. అది గమనించిన స్థానికులు ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. అంతకుముందు ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను విధుల్లో ఉండగా పోస్టల్ ఇన్స్పెక్టర్ యాకయ్య, ఎంవో అబ్దుల్ తన ఆఫీసుకు వచ్చి ఫోన్ చేశారని, ఆఫీసుకు వస్తానని చెప్పిన కొద్దిసేపటికి తనకు కడుపులో విపరీతమైన నొప్పి వచ్చిందన్నారు. అనుకోకుండా పీరియడ్స్ రావడం వల్ల, తన ఫ్రెండ్ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పానన్నారు. తన అనారోగ్య సమస్యను పట్టించుకోకుండా తప్పకుండా రావాల్సిందేనని ఇబ్బందులకు గురిచేసారని కన్నీటి పర్యంతమవుతూ ఆరోపించింది. అధికారుల ఇబ్బందులను భరించలేక తాను ఆత్మహత్య చేసుకుందామని ఎలుకల మందు తాగినట్లుగా ఆరోపించారు. అయినప్పటికీ ఈ విధంగా తనను ఇబ్బందులకు గురి చేయడం బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### చర్యల నుండి తప్పించుకునేందుకే ఆత్మహత్యాయత్నం?

బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మౌనిక విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారనే భయంతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉంటుందని పోస్టల్ ఇన్స్పెక్టర్ యాకయ్య, ఎంఓ అబ్దుల్ అనుమానం వ్యక్తం చేశారు. మౌనిక విధుల్లో చేరినప్పటి నుండే సరిగ్గా పనిచేయడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. గ్రామస్తులు నుండి కూడా అనేక ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇన్స్పెక్షన్ జరుగుతుందని, అందులో భాగంగా ఆమె బ్రాంచ్ కి మంగళవారం వెళ్ళామన్నారు. అయితే మౌనిక అక్కడ లేకపోవడంతో ఫోన్ చేయగా వస్తానని చెప్పి ఎంతకీ రాలేదని ప్రశ్నించినట్లు తెలిపారు. మరోసారి ఫోన్ చేయగా లిఫ్ట్ చేసిందని, తనకు ఆరోగ్య సమస్య ఉందని తెలిపిందన్నారు. ముందే ఆ విషయం చెప్తే తాము వెళ్లిపోయేవాళ్ళం కదా అని చెప్పామే తప్ప, ఆమేను ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు.

## కేదార్నాథ్ ఆలయంలో దండు సారయ్య ప్రత్యేక పూజలు



**ఇల్లందు, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్నాథ్ ఆలయంలో మంగళవారం పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ, 13వ వార్డుకు చెందిన శివశక్తి దండు సారయ్య ( సారిక చౌదరి ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాస్తవానికి శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి ) వ్యయప్రయాసాలకు ఓర్చి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్నాథ్ శివుని ఆలయం వద్దకు వెళ్లి పూజలు నిర్వహించడం జరిగింది. ఇల్లందు ప్రజలపై పరమశివుని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గత కొన్ని రోజుల నుండి 11 మంది సభ్యులుగా వెళ్లి ఆ ప్రాంతంలోనే ఉంటూ ఇల్లందు పట్టణ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ శివుడిని మొక్కుకున్నారు.



